కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



వెంకటేశ్వరనగర్‌కాలనీలో పాదయాత్ర నిర్వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



షేక్‌పేటలో జరిగిన గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో దానం నాగేందర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

● దానం నాగేందర్

బంజారాహిల్స్ ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వరనగర్‌కాలనీలో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఖైరతాబాద్‌లో తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ సికింద్రాబాద్ గతంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉండేదని, ఆ స్థానాన్ని తిరిగి దక్కించుకునేందుకు ప్రతి కార్యకర్త నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను రూపొందించడమే కాకుండా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అలాంటి వారికి ఓటు వేసి మోసపోవద్దని హెచ్చరించారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు బయటికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకొని కాంగ్రెస్‌కు ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భారతి నాయక్, కాంగ్రెస్ నాయకులు రాములు చౌహాన్, బాబా నాయక్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి పని చేసుకునే వారికి అండ

వృత్తి పని చేసుకునే వారికి కాంగ్రెస్ అండగా ఉంటుందని దానంనాగేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేటలోని గంగపుత్ర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానంనాగేందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు గుర్తింపు రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

మోండా మార్కెట్ ప్రాంతాలలో...

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): దానం నాగేందర్ సోమవారం సనత్ నగర్ నియోజకవర్గం మోండా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మోండా మార్కెట్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న దానం నాగేందర్

కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

బౌద్ధనగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం సాయంత్రం సీతాఫల్‌మండి డివిజన్‌లో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు చిలకలగూడ, మైలార్‌గడ్డ, నామాలగుండు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.



చిలకలగూడలో ఎన్నికల ప్రచారంలో సంతోష్‌కుమార్, దానం, తదితరులు

సికింద్రాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం చేశారు?

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

సనత్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రిగా ఉండి సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలని కిషన్ రెడ్డిని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్‌నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జిలు వెంకట్‌రెడ్డి, మేడే రాజీవ్ సాగర్, సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి లతో కలిసి సనత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సనత్ నగర్‌లోని డీఎస్ఎం కాలనీ నుంచి అశోక్ కాలనీ, వెల్ఫేర్ గ్రౌండ్, శ్యామల కుంట, ఉదయ్ నగర్ తదితర ప్రాంతాల మీదుగా 60 ఫీట్ రోడ్డు వరకు ప్రచారం నిర్వహించారు. దారిపొడవునా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో స్వాగతం పలికారు. సనత్‌నగర్ బస్టాండ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి ఏనాడు నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, కరీం లాలా, ఫాజిల్, నోమాన్, పి.శేఖర్, రాజేష్ ముదిరాజ్, అశోక్ యాదవ్, శ్రీహరి, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు, కుమార్, వనం శ్రీనివాస్, శ్యామ్ సన్, జమీర్, పుష్పాలత, సరిత గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సనత్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తూ ఓటు వేయాలని కోరుతున్న పద్మారావు గౌడ్

స్నేహితురాలింటికి వెళ్లొస్తానని యువతి అదృశ్యం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): స్నేహితురాలి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రహ్మత్‌నగర్‌లో నివాసం ఉండే చెన్నయ్య డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు 17 ఏళ్ల కుమార్తె ఉంది. ఈ నెల 27న స్నేహితురాలి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లింది.

సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఫలితం లేక పోవటంతో అనుమానం వచ్చి చింటు అనే యువకుడికి ఫోన్ చేసి అడగగా నాకు తెలియదని చెప్పి తరువాత ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడు. దీంతో చెన్నయ్య మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు

మాదాపూర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో సోమవారం అంతర్జాతీయ నృత్యోత్సవం ఘనంగా నిర్వహించారు. కందులకూచిపూడి నాట్యాలయం గురు రవి కూచిపూడి, శిల్పారామం సంయుక్తంగా "నాట్య తరంగిని" నృత్యోత్సవాన్ని నిర్వహించారు. కలకత్తా రాజీబ్ ఘోష్ తన బృందంతో కథక్ నృత్య ప్రదర్శనలో శివతాండవం, తరణ అంశాలను, ఒరిస్సా నుంచి దేబశీష్ పట్నాయక్ ఒడిస్సీ నృత్య ప్రదర్శనలో మధురాష్టకం, ఆంగీక, అంశాలను, టొరంటో కెనడా నుంచి విచ్చేసిన కుమారి శక్తి సంజన సిరాలా, రిషికేష్. దేవి కీర్తనం అంశాలను, మోహినియాట్టం కుమారి స్వర్ణదీప గారు ఓమనథింకర్ కిడావో, హిందీ భజన్, పేరిణి తాండవం పేరిణి సంతోష్ పెరుమాండ్ల శంకర గిరిజ అంశాలను, రవి కూచిపూడి గారి శిష్య బృందం కూచిపూడి పూజ నృత్యం, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, జయము జయము, మూషిక వాహన అంశాలను ప్రదర్శించారు.



సేవా పురస్కారాలు అందుకున్న నిమ్స్ ఆస్పత్రి సీనియర్ నర్సింగ్ ఉద్యోగులు

నిమ్స్ ఆస్పత్రి నర్సింగ్ అధికారులకు సేవా పురస్కారాలు

సనత్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నర్సింగ్ ఆఫీసర్లు విధి నిర్వహణలో ఎలాంటి తారతమ్యం లేకుండా అందరికీ ఒకే విధంగా సేవలందిస్తారని, వీరు దైవానికి ప్రతిరూపాలని రిటైర్డ్ జడ్జి డాక్టర్ జి. చంద్రయ్య నర్సింగ్ సేవలను కొనియాడారు. నిమ్స్ ఆస్పత్రిలో కీలకంగా సేవలందిస్తున్న సీనియర్ నర్సింగ్ అధికారుల సేవలను గుర్తించి ఆల్ ద బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు సేవాపురస్కారాలు అందించి సత్కరించారు. రవీంద్రభారతిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నిమ్స్ ఆస్పత్రిలో నర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న దాదాపు 30 మందికి ఈ అవార్డులను అందించారు. నిమ్స్ నర్సింగ్ ఉద్యోగులు తేజావత్ కృష్ణ, వినోద, లక్ష్మి, వసంత, ఫాతిమా, మేరి, సరిత, భద్రమ్మ, విజయలక్ష్మి తదితరులకు అవార్డులు అందించి సత్కరించారు. కార్యక్రమంలో మందడి కృష్ణారెడ్డి, లయన్ డాక్టర్ సూర్యనారయణలతోపాటు సంస్థ సభ్యులు పాల్గొన్నారు. నర్సింగ్ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించడంతో నిమ్స్ నర్సింగ్ విభాగ అధికారి తేజావత్‌కృష్ణ హర్షం వ్యక్తం చేశారు.



పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మాసబ్ ట్యాంక్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న బంజారాహిల్స్ డివిజన్ ఏసీపీ శ్యామలా వెంకట్‌రెడ్డి, మాసబ్ ట్యాంక్ పోలీసులు -బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



యూసుఫ్‌గూడ వెంకటగిరిలోని 181 బూత్ పరిధిలో బీజేపీ నాయకులు బడుగు సతీష్ ఆధ్వర్యంలో ఓటరు లిస్ట్ జాబితాలోని ఓటర్లను కలిసి బీజేపీ కరపత్రాలు పంచి ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన విజయాలను వివరిస్తు ఎన్నికల ప్రచారం కొనసాగించారు. కార్యక్రమంలో బూత్ కో-ఆర్డినేటర్ పొన్నాల శ్రీనివాసరావు, బూత్ అధ్యక్షులు విజయ, సుమంత్ తదితరులు పాల్గొన్నారు. -యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి



రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సోమవారం డివిజన్‌లోని బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించి ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు, అన్ని బస్తీల బూత్ కమిటీ సభ్యులు పల్గొన్నారు. -యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి

కాంగ్రెస్‌తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది

● డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

పంజాగుట్ట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీఐ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీల ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ప్రస్తుత పరిస్థితులు భవిష్యత్ కార్యాచరణ, ఓటరు చైతన్యం - సీ విజిల్ యాప్‌పై సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవగాహన సదస్సు జరిగింది. సమితి అధ్యక్షుడు బి.కేశవులు అధ్యక్షతన జరిగిన సదస్సులో నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఆర్టీఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే లోక్‌పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. ఆర్టీఐ చట్టం సామాన్యుడికి గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు కాంగ్రెస్ పక్షాన నిలబడాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేలా, ఆర్టీఐ దరఖాస్తులు స్వీకరించే విధానానికి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రలోభాలకు లొంగి ఎన్నికల్లో ఓటు అమ్ముకోవద్దు, ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, పంచాయతీరాజ్ శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఏంఏ కరీం, సమితి రాష్ట్ర కన్వీనర్ కె. ఉషారాణి, ఎస్.డి లుఖ్మాన్ అలీ, రామ్ మోహన్, శంకర్ రాథోడ్, వివిధ కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీఐ మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



అభివాదం చేస్తున్న సేవాలాల్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు నాయక్, తదితరులు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మద్దతు

● అంగోతు రాంబాబు నాయక్

పంజాగుట్ట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోతు రాంబాబు నాయక్ అన్నారు .ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, రెండుసార్లు ఓటు వేసి పార్టీని గెలిపించామన్నారు. గత ఎన్నికల్లో అన్ని వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమను విస్మరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో సేవాలాల్‌సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రఘురామ్ రాథోడ్, ఉపాధ్యక్షులు రేఖ్యా నాయక్, భీమ్ లాల్ పవార్, పరుశురాం నాయక్, యువసేన అధ్యక్షుడు మోహన్ నాయక్, సోషల్ మీడియా ఇన్‌చార్జి మోతీలాల్ నాయక్, బాల్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

పంజాగుట్ట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల బలహీనతను అడ్డంపెట్టుకుని కార్పొరేట్ కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేసి ఫీజులను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో సమ్మర్ ఆర్ట్ క్యాంపు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సాలార్‌జంగ్ మ్యూజియంలో మే 14 నుంచి మే 28 వరకు సమ్మర్ ఆర్ట్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌లో 8 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న విద్యార్థులు మాత్రమే పాల్గొనవచ్చు. దరఖాస్తులు మ్యూజియం రిసెప్షన్ కౌంటర్‌లో మే 5 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు మే 6న వెల్లడిస్తామని, రూ.1000 ఫీజుతో యోగా, డ్రాయింగ్, పెయింటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మట్టి బొమ్మలు, కుండల తయారీ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

జవహర్ బాలభవన్‌లో..

పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జవహర్ బాలభవన్‌లో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు భరతనాట్యం, కూచిపూడి, కథక్, శాస్త్రీయ నృత్యాలు, సంగీతం, తబల, వీణ, మృదంగం, డ్రాయింగ్, పెయింటింగ్, కరాటే, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లలో శిక్షణ ఇస్తారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జవహర్ బాలభవన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

● చలివేంద్రం ప్రారంభం



ఫిలింనగర్ చౌరస్తాలో సింగిరెడ్డి సూర్యకుమారి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి రోహిణ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాటూరి రమేష్ తదితరులు

-బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



జూబ్లీహిల్స్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

అవినీతి కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చరమగీతం పాడాలి

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


బంజారాహిల్స్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అవినీతి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందని కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఇందిరానగర్, జవహర్‌నగర్‌లో సోమవారం పాదయాత్ర చేశారు. ఓటర్లను కలుసుకొని కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో సుస్థిర పాలన అందించే సత్తా కేవలం ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వానికి మాత్రమే ఉందన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న బీజేపీ వైపే ప్రజలంతా మొగ్గు చూపిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకే ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైద్యురాలి నిర్లక్ష్యం.. నిండు గర్భిణి మృతి

● పోలీసులకు బంధువుల ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నిండు గర్భిణి ప్రసవించిన అనంతరం వైద్యం వికటించి మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం... శంషాబాద్‌కు చెందిన శాంతి(25) గర్భం దాల్చినప్పటి నుంచి మోతీనగర్‌లోని పద్మప్రియ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుంటుంది. ఈ నెల 27న ప్రసవానికి వచ్చి ఆస్పత్రిలో చేరింది. డబ్బులు చెల్లిస్తేనే వైద్యం అంటూ వైద్యురాలు చెప్పటంతో రూ.50 వేలు డబ్బులు చెల్లించారు. అనంతరం ఇక్కడ సదుపాయాలు సరిగా లేవని వైద్యురాలు తన వాహనంలో ఎస్సార్‌నగర్‌లోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లింది. అక్కడ ఇద్దరు పిల్లలకి జన్మనిచ్చిన తరువాత తల్లి ఆరోగ్య పరిస్థితి బాగా లేదని అమీర్‌పేటలోని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందింది. మోతీనగర్ పద్మప్రియ హాస్పిటల్ వైద్యురాలి నిర్లక్ష్యంతోనే శాంతి మృతి చెందిందని, తమకు న్యాయం చేయాలని మృతురాలి బంధువులు ఆరోపణ చేయటంతోపాటు బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లమీద హంగామా చేస్తున్న నలుగురికి జైలు



ఫాహీమ్



నిషాంత్



సాయి తుషార్



కిరణ్‌రెడ్డి

బంజారాహిల్స్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో రోడ్ల మీద నిలబడి హంగామా చేస్తున్న నలుగురికి జైలు విధిస్తూ నాంపల్లి 10వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ తీర్పును వెలువరించారు. ఈ నెల 26న జూబ్లీహిల్స్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా బోరబండకు చెందిన వ్యాపారి ఫాహీమ్ రోడ్డు మీదనే మద్యం తాగుతున్నాడు. ప్రశ్నించినందుకు హంగామా చేశారు. ఈ నెల 27న సాయితుఫాన్, నిషాంత్ శర్మ, కిరణ్‌రెడ్డి మద్యం తాగుతూ రాకపోకలు సాగిస్తున్న వారికి ఇబ్బంది కలిగించారు. వీరందరిపై 70 బి కింద ఈ పెట్టి కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురిని కోర్టులో హాజరుపరగా ఒక్కరోజు జైలు విధిస్తూ న్యాయమూర్తి తీర్పును ఇచ్చారు.

ఫుడ్ కోర్టులలో జీహెచ్ఎంసీ ఆరోగ్య శాఖ తనిఖీలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఫుడ్ కోర్టులలో జీహెచ్ఎంసీ ఆరోగ్య శాఖ తనిఖీలు నిర్వహించింది. బంజారాహిల్స్‌లోని పలు హోటళ్లలో సిబ్బంది ఆహార నాణ్యతను పరిశీలించారు. ఆహా, సిజిలింగ్‌జోయ్, ఖాన్‌సాబ్ రెస్టారెంట్‌లలో శుభ్రత పాటించడం లేదని తేలింది. ఈ హోటళ్ల నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి హెచ్చరించారు. కేఎఫ్‌సీలో వాడిన నూనె నిబంధనలు పాటించకుండా తిరిగి వాడుతున్నట్టు తేలింది. హార్డ్‌రాక్‌కేఫ్, స్టార్‌బక్స్ ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలు పాటించడం లేదని వీరిపై ఎఫ్ఎస్ఎస్ఏఐ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎదురుగా వేగంగా వచ్చి కారు ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒకరికి గాయాలయ్యాయి. గచ్చిబౌలి అంతేరా హోటల్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న పవన్, క్యాషియర్‌గా పనిచేస్తున్న సురేందర్‌కుమార్ ఈ నెల 28న విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై సంజీవరెడ్డినగర్‌కు బయలు దేరారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు రాగానే మాదాపూర్ వైపు వేగంగా వెళ్తున్న ఎస్‌యూవీ కారు ఢీ కొట్టడంతో ఇద్దరు కింద పడ్డారు. సురేందర్ కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో గచ్చిబౌలి కిమ్స్‌కు తరలించారు. పవన్ ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను బెదిరించి రూ. 18.50 లక్షలు స్వాహా

హైదరాబాద్ సిటీ/హిమాయత్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళను బెదిరించిన సైబర్ నేరగాడు రూ.18.50 లక్షలు కాజేశాడు. నగరానికి చెందిన ఓ మహిళ(51)కు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. 'డీహెచ్ఎల్ కొరియర్ ముంబై నుంచి ఫోన్ చేస్తున్నామని, మీకు చైనా నుంచి వచ్చిన పార్సిల్‌లో డెబిట్ కార్డులు, పాస్‌పోర్టులు, ఎండీఎంఏ డ్రగ్ ఉనాయి'అని చెప్పారు. నిమిషాల వ్యవధిలో పోలీస్ అధికారి డీపీఉన్న వాట్సాప్ నంబర్ నుంచి సైబర్‌నేరగాడు వీడియో కాల్ చేశాడు. తాను ముంబై క్రైంబ్రాంచ్ అధికారినని పరిచయం చేసుకున్నాడు. 'మీకు వచ్చిన పార్సిల్‌లో ఎండీఎంఏ ఉంది.. మీపై కేసు నమోదైంది'అని చెప్పి భయపెట్టాడు. ఆమె ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించాడు. 'మీ ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఖాతాల ద్వారా విదేశాలకు అక్రమంగా డబ్బు తరలించిన కేసు కూడా నమోదైంది'అని చెప్పాడు. దాంతో భయపడిన మహిళ డబ్బు అక్రమరవాణా, డ్రగ్స్‌కు తనకు ఎలాంటి సంబంధమూ లేదని, తనను కేసు నుంచి కాపాడాలని కోరింది. 'మీ ఇతర ఖాతాల్లో ఉన్న డబ్బు స్కాన్ చేయాలి' అని చెప్పాడు. అతడి సూచనల మేరకు మహిళ ఇతర ఖాతాల్లో ఉన్న డబ్బును ఒకే ఖాతాలోకి వేసి, ఖాతా వివరాలు, పాస్ వర్డ్‌లను సైబర్ నేరగాడికి ఇచ్చింది. వీటి సాయంతో మహిళ ఖాతా నుంచి రూ.18.50 లక్షలు కాజేశాడు. మోసపోయానని గ్రహించిన మహిళ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పార్ట్‌టైం జాబ్ పేరుతో రూ. 6.72 లక్షలు

పార్ట్‌టైం జాబు ద్వారా నెలకు లక్షలు సంపాదించవచ్చని నమ్మించిన సైబర్ నేరగాళ్లు నగరవాసి నుంచి రూ.6.72 లక్షలు కాజేశారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్న సైబర్ నేరగాళ్లు బాధితుడిని మహీంద్రా డెవలపర్స్ వెబ్‌సైట్‌లో చేర్చారు. పెట్టుబడి పెట్టి టాస్కులు చేస్తే డబ్బులు వస్తాయని నమ్మించారు. ముందుగా రూ.10 వేలు డిపాజిట్ చేసి, టాస్కులు పూర్తి చేసినందుకు రూ.16500 ఇచ్చారు.

నమ్మకం కుదరడంతో సైబర్ నేరగాళ్లు సూచించిన విధంగా రూ. 6.72 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తర్వాత లాభాలు రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



వెంకటేశ్వరనగర్‌కాలనీలో పాదయాత్ర నిర్వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



షేక్‌పేటలో జరిగిన గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో దానం నాగేందర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

● దానం నాగేందర్

బంజారాహిల్స్ ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వరనగర్‌కాలనీలో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఖైరతాబాద్‌లో తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ సికింద్రాబాద్ గతంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉండేదని, ఆ స్థానాన్ని తిరిగి దక్కించుకునేందుకు ప్రతి కార్యకర్త నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 6 గ్యారంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ గ్యారెంటీలను రూపొందించడమే కాకుండా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందేలా తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అలాంటి వారికి ఓటు వేసి మోసపోవద్దని హెచ్చరించారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు బయటికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకొని కాంగ్రెస్‌కు ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భారతి నాయక్, కాంగ్రెస్ నాయకులు రాములు చౌహాన్, బాబా నాయక్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి పని చేసుకునే వారికి అండ

వృత్తి పని చేసుకునే వారికి కాంగ్రెస్ అండగా ఉంటుందని దానంనాగేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేటలోని గంగపుత్ర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానంనాగేందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు గుర్తింపు రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతోందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

మోండా మార్కెట్ ప్రాంతాలలో...

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): దానం నాగేందర్ సోమవారం సనత్‌నగర్ నియోజకవర్గం మోండా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మోండా మార్కెట్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న దానం నాగేందర్

కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

బౌద్ధనగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం సాయంత్రం సీతాఫల్‌మండి డివిజన్‌లో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి, సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు చిలకలగూడ, మైలార్‌గడ్డ, నామాలగుండు తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.



చిలకలగూడలో ఎన్నికల ప్రచారంలో సంతోష్‌కుమార్, దానం, తదితరులు

సికింద్రాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం చేశారు?

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

సనత్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రిగా ఉండి సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలని కిషన్ రెడ్డిని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రశ్నించారు. సోమవారం ఆయన మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సనత్‌నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జిలు వెంకట్‌రెడ్డి, మేడే రాజీవ్ సాగర్, సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డి లతో కలిసి సనత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సనత్ నగర్‌లోని డీఎస్‌ఎం కాలనీ నుంచి అశోక్ కాలనీ, వెల్ఫేర్ గ్రౌండ్, శ్యామల కుంట, ఉదయ్ నగర్ తదితర ప్రాంతాల మీదుగా 60 ఫీట్ రోడ్డు వరకు ప్రచారం నిర్వహించారు. దారిపొడవునా ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూలమాలలతో స్వాగతం పలికారు. ప్రచారంలో సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు ఖలీల్, సురేష్ గౌడ్, కరీం లాలా, ఫాజిల్, నోమాన్, పి.శేఖర్, రాజేష్ ముదిరాజ్, అశోక్ యాదవ్, శ్రీహరి, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు, కుమార్, వనం శ్రీనివాస్, శ్యామ్ సన్, జమీర్, పుష్పాలత, సరిత గౌడ్, పాల్గొన్నారు.



సనత్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని ఓటర్లకు కరపత్రాలందజేస్తున్న కార్పొరేటర్ సామల హేమ

చిలకలగూడ : సికింద్రాబాద్, పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత సోమవారం విస్తృత ప్రచారం చేశారు. డివిజన్ పరిధిలోని హమాల్ బస్తీలో ఇంటింటికీ తిరిగి గత పదేళ్లలో నగరంలో సాధించిన ప్రగతిని వివరించి, కరపత్రాలు అందజేసి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎ.ఆర్.కృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ..

ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ వర్గాలకు అన్యాయం

క్రిస్టియన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని క్రిస్టియన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ (క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం) సంస్థ ప్రతినిధులు తెలిపారు. సోమవారం సికింద్రాబాద్‌లో సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మెల్కెసెడక్, ఉపాధ్యాక్షులు టీసీ కిష్టఫర్, ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం ఫ్రంట్ చైర్మన్ సనావుల్లా ఖాన్,మైనార్టీ జేఏసీ కోకన్వీనర్ తన్వీర్ తదితరులు మాట్లాడారు.

ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో విధ్వంసకరపాలన కొనసాగిస్తుందని, మోదీ దేశాన్ని మతం ప్రాతిపదికన విడగొట్టి ప్రజల మధ్య విబేదాలను సృష్టిస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను తమకు అనుకూలంగా ఉన్నవారికి అప్పగిస్తున్నారని అన్నారు. మణిపూర్ మత ఘర్షణలలో వేల మంది చనిపోయారని, రైతులను అదుకోకుండా వారిని అణిచివేస్తుందని అన్నారు. నోట్ల రద్దుతో రూపాయి విలువ పడిపోయిందని, ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సెక్యులర్ భావాలను తుంగలో తొక్కి రాజ్యాంగం మూలాలను పూర్తిగా మార్చివేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ అబ్రహం,జాన్ అరుణ కుమార్, హంసవేణి తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న క్రిస్టియన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ సంస్థ ప్రతినిధులు

అన్ని వర్గాల సంక్షేమానికి బీజేపీ సర్కార్ చర్యలు

మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ● బీజేపీలో చేరిన కాచవానిసింగారం మాజీ సర్పంచ్

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్నివర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. మండలంలోని కచవానిసింగారం, సుప్రభాత్‌టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మోదీ గ్యారంటీతో దేశంలో బీజేపీకి 400 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శి ప్రభంజన్‌గౌడ్, కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, నాయకులు అచ్చిని నర్సింహ, బసవ రాజుగౌడ్, శివరాజ్‌గౌడ్, సురేష్, శంకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



కాచవానిసింగారం మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్



మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో ప్రచారం చేస్తున్న ఈటల జమున, కార్పొరేటర్ సునీతాయాదవ్

మౌలాలి, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం మల్కాజిగిరికి చెందిన టీడీపీ నాయకులు, అడ్వకేట్ సుధీర్, ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు రాకేష్ తదితరులు ఈటల సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌యాదవ్, భాను, కృష్ణ, శ్రీలతరెడ్డి, దీప్తి, సంధ్య, వేణు, మహేష్‌యాదవ్, రాజశేఖర్, మహేందర్ పాల్గొన్నారు.



టీడీపీ నాయకులకు కండువా కప్పుతున్న ఈటల రాజేందర్

బీజేపీని గెలిపించాలి

మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో కార్పొరేటర్ గున్నాల సునీతాయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున విచ్చేసి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, లింగరావు, మురళీకృష్ణ జగదీష్‌యాదవ్, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: ఓల్డ్ మిర్జాలగూడ లో సీనియర్ బీజేపీ నాయకులు ఉరపల్లి రాంబాబు ఆధ్వర్యంలో కమలదండు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఓటు హక్కును ఆయుధంగా మార్చుకోండి

దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్

అడ్డగుట్ట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగంచుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఆయుధంగా ఉపయోగించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సోమవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాలులో నిర్వహించిన ఓటు హక్కు అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్యంతో ఓటు వేయాలన్నారు. డబ్బు మద్యానికి ఓటును అమ్ముకోవద్దని మానవ హక్కుల వేదిక సిటీ నాయకుడు సంజీవ్ మాట్లాడుతు చట్టసభలలో ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికై చర్చలు జరుగలన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, యాక్షన్ ఎయిడ్ సంస్థ సమన్వయ కర్తలు సుమతి, మమత, డీబీఎఫ్ కో-ఆర్డినేటర్ కవిత భాను, సోనీలు పాల్గొన్నారు.



ఓటు హక్కు సదస్సులో మాట్లాడుతున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

బీఆర్ఎస్ గెలుపు ఖాయం



ఏఎస్‌రావునగర్‌లో ప్రచారం చేస్తున్న రాగిడి రజనీ లక్ష్మారెడ్డి



ప్రచారంలో భాగంగా టీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కుషాయిగూడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం చర్లపల్లి డివిజన్ శివసాయినగర్, లక్ష్మీనరసింహ కాలనీలలో ఆయన మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యతో పాటు ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థికి లక్షకు పైగా మెజారిటీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి, కుమార్తె ప్రచారం

ఏఎస్‌రావునగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరిషా సోమశేఖర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, దేవీనగర్, కేరళకాలనీ, దయార్‌గూడ ప్రాంతాల్లో కార్పొరేటర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక ఎన్నికల ప్రచారం చేశారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీలో సోమవారంకార్పొరేటర్ శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక పాల్గొన్నారు.



బాలాజీనగర్ డివిజన్ కేపీహెచ్‌బీలో ప్రచారం చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక, కార్పొరేటర్ శిరీష



కాళోజి నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజీ నిర్వహించిన ఇన్నర్ క్రికెట్ పోటీలో గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సోమవారం గాంధీ మెడికల్ కాలేజీలో విజేతలైన వైద్య విద్యార్థులకు గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్, ఫిజికల్ డైరెక్టర్ వేణు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

సాలార్‌జంగ్ మ్యూజియంలో సమ్మర్ ఆర్ట్ క్యాంపు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సాలార్‌జంగ్ మ్యూజియంలో మే 14 నుంచి మే 28 వరకు సమ్మర్ ఆర్ట్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌లో 8 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న విద్యార్థులు మాత్రమే పాల్గొనవచ్చు. దరఖాస్తులు మ్యూజియం రిసెప్షన్ కౌంటర్‌లో మే 5వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు మే 6న వెల్లడిస్తామని, రూ.1000 ఫీజుతో యోగా, డ్రాయింగ్, పెయింటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మట్టి బొమ్మలు, కుండల తయారీ అంశాలపై శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

జవహర్ బాలభవన్‌లో..

పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జవహర్ బాలభవన్‌లో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు భరతనాట్యం, కూచిపూడి, కథక్, శాస్త్రీయ నృత్యాలు, సంగీతం, తబల, వీణ, మృదంగం, డ్రాయింగ్, పెయింటింగ్, కరాటే, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లలో శిక్షణ ఇస్తారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జవహర్ బాలభవన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా .. గోలీసోడా తయారు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): గడువు ముగిసిన ముడిసరుకుతో నిబంధనలకు విరుద్ధంగా గోలీసోడా తయారు చేస్తున్న ఓ వ్యక్తిని ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం... ఘట్‌కేసర్ మున్సిపల్, చందుపట్లగూడకు చెందిన సల్లసాయితేజ, ఎదులాబాద్‌లో సాయితేజ కిరాణాదుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. కిరాణాదుకాణంలో ఆహారభద్రత పాటించకుండ నిబంధనలకు విరుద్ధంగా గోలీసోడా తయారు చేస్తున్న సమాచారం తెలుసుకోని సోమవారం దాడి చేశారు. గోలీసోడాలో కలిపేందుకు గడువు ముగిసిన ముడిసరుకులైన గ్రీన్ మింట్ మెజిట్ సిరప్-5 సీసాలు, బుష్ సింథటిక్ కలర్ 4 సీసాలు, కేరాఫ్ బ్లూ బెర్రీ పవర్ 2 సీసాలు, అర్కే ఫుడ్ లిక్విడ్ కారామెల్ కలర్ 3 సీసాలు, కేరాఫ్ సాఫ్ట్ డ్రింక్ కాన్సెట్ రేట్ మిక్స్ 4 సీసాలు, కార్కే బ్రాండ్ ఒక సీసా, రోజ్ ఫ్లేవర్ 3 సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రత ప్రమాణాలను పాటించకుండ, నిబంధనలకు విరుద్ధంగా గోలీసోడా తయారు చేస్తున్నట్లు విచారణలో తేలింది. గడువు ముగిసిన ముడిసరుకులతో గోలీసోడను తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న సాయితేజను అరెస్టు చేసి, కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద

ఈ టికెట్ల విక్రయాలు - ఒకరి అరెస్టు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : అనధికార రైల్వే ఈ టికెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని లింగంపల్లి ఆర్పీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ఈ టికెట్లను విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న లింగంపల్లి ఆర్పీఎఫ్ ఎస్సై భాషా, ఎస్సై రాజ్‌కుమార్‌లు అమానత్ ఆపరేషన్ కింద గట్టి నిఘా వేశారు. ఈ క్రమంలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా రైల్వే స్వంత ఐడీ కింద ఈ రైల్వే టికెట్లను విక్రయిస్తున్నానని విచారణలో ఒప్పుకున్నాడు. ఇతని వద్ద నుంచి రూ.13,204 విలువ చేసే ఈ టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఈ టికెట్లను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు.



అనధికార ఈ టికెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని మీడియాకు చూపుతున్న ఆర్పీఎఫ్ పోలీసులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

తిరుమలగిరి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచినట్లు బొల్లారం పోలీసులు తెలిపారు. వారం రోజుల క్రితం బొల్లారం బజార్ కూలీ అడ్డా వద్ద ఓ వ్యక్తి అనారోగ్యంతో పడి ఉన్నాడు. స్థానికుల సహకారంతో చికిత్స నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించగా, మూడు రోజుల క్రితం మృతి చెందాడు. అప్పటి నుంచి మృతుడి తాలూకా వివరాల కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వయస్సు 35 నుంచి 40 మధ్యలో ఉండవచ్చు అని భావిస్తున్నారు. కూలీకార్మికుడై వడదెబ్బ కారణంగా చనిపోయినట్లు చెబుతున్నారు. మృతుడు తాలూకా బంధువులు ఉంటే గాంధీ మార్చురీని సందర్శించాలని ఎస్సై జోతి తెలిపారు.

వైద్యం వికటించి నిండు గర్భిణి మృతి

● వైద్యురాలి నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): నిండు గర్భిణి ప్రసవించిన అనంతరం వైద్యం వికటించి మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం... శంషాబాద్‌కు చెందిన శాంతి(25) గర్భం దాల్చినప్పటి నుంచి మోతీనగర్‌లోని పద్మప్రియ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుంటుంది. ఈ నెల 27న ప్రసవానికి వచ్చి ఆస్పత్రిలో చేరింది. డబ్బులు చెల్లిస్తేనే వైద్యం అంటూ వైద్యురాలు చెప్పటంతో రూ.50 వేలు డబ్బులు చెల్లించారు. అనంతరం ఇక్కడ సదుపాయాలు సరిగా లేవని వైద్యురాలు తన వాహనంలో ఎస్సార్‌నగర్‌లోని ఓ ప్రవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లింది. అక్కడ ఇద్దరు పిల్లలకి జన్మనిచ్చిన తరువాత తల్లి ఆరోగ్య పరిస్థితి బాగా లేదని అమీర్‌పేటలోని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందింది. మోతీనగర్ పద్మప్రియ హాస్పిటల్ వైద్యురాలి నిర్లక్ష్యంతోనే శాంతి మృతి చెందిందని, తమకు న్యాయం చేయాలని మృతురాలి బంధువులు ఆరోపణ చేయటంతోపాటు బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీడియో గేమ్ ఆడుతూ పైనుంచి కిందపడి బాలుడి మృతి

అల్వాల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): వీడియో గేమ్ ఆడుతూ ప్రమాదవశాత్తు పై అంతస్తు నుంచి కిందపడటంతో ఓ బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం రాత్రి హస్మత్‌పేటలో జరిగింది. అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హస్మత్‌పేట్‌లోని లయన్స్‌టౌన్ అపార్ట్‌మెంట్‌లో 5వ ఫ్లోర్‌లో మనోజ్‌మాథ్యు, అంబిక దంపతులు నివసిస్తున్నారు. వీరి కుమారుడు రవీంద్రన్(16) 9వ తరగతి ఇటీవలే పాసయ్యాడు. శనివారం సాయంత్రం తల్లి ఫోన్ తీసుకుని వీడియో గేమ్స్ ఆడుతూ రెయిలింగ్ వద్ద అదుపు తప్పి ఐదో ఫ్లోర్ నుంచి కిందపడ్డాడు. దీంతో అతనికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతన్ని కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ రవీంద్రన్ ఆదివారం రాత్రి మరణించాడు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను బెదిరించి రూ. 18.50 లక్షలు స్వాహా

హైదరాబాద్ సిటీ/హిమాయత్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళను బెదిరించిన సైబర్ నేరగాడు రూ.18.50లక్షలు కాజేశాడు. నగరానికి చెందిన ఓ మహిళ(51)కు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. 'డీహెచ్ఎల్ కొరియర్ ముంబై నుంచి ఫోన్ చేస్తున్నామని, మీకు చైనా నుంచి వచ్చిన పార్సిల్‌లో డెబిట్ కార్డులు, పాస్‌పోర్టులు, ఎండీఎంఏ డ్రగ్ ఉనాయి'అని చెప్పారు. నిమిషాల వ్యవధిలో పోలీస్ అధికారి డీపీఉన్న వాట్సాప్ నంబర్ నుంచి సైబర్ నేరగాడు వీడియో కాల్ చేశాడు. తాను ముంబై క్రైంబ్రాంచ్ అధికారినని పరిచయం చేసుకున్నాడు. 'మీకు వచ్చిన పార్సిల్‌లో ఎండీఎంఏ ఉంది.. మీపై కేసు నమోదైంది' అని చెప్పి భయపెట్టాడు. ఆమె ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించాడు. 'మీ ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఖాతాల ద్వారా విదేశాలకు అక్రమంగా డబ్బు తరలించిన కేసు కూడా నమోదైంది' అని చెప్పాడు. దాంతో భయపడిన మహిళ డబ్బు అక్రమరవాణా, డ్రగ్స్‌కు తనకు ఎలాంటి సంబంధమూ లేదని, తనను కేసు నుంచి కాపాడాలని కోరింది. 'మీ ఇతర ఖాతాల్లో ఉన్న డబ్బు స్కాన్ చేయాలి'అని చెప్పాడు. అతడి సూచనల మేరకు మహిళ ఇతర ఖాతాల్లో ఉన్న డబ్బును ఒకే ఖాతాలోకి వేసి, ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను సైబర్ నేరగాడికి ఇచ్చింది. వీటి సాయంతో మహిళ ఖాతా నుంచి రూ.18.50లక్షలు కాజేశాడు. దాంతో మోసపోయానని గ్రహించిన మహిళ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పార్ట్‌టైం జాబ్ పేరుతో రూ. 6.72 లక్షలు

పార్ట్‌టైం జాబు ద్వారా నెలకు లక్షలు సంపాదించవచ్చని నమ్మించిన సైబర్ నేగరాళ్లు నగరవాసి నుంచి రూ.6.72లక్షలు కాజేశారు. సోషల్‌మీడియాలో ప్రచారం చేసుకున్న సైబర్ నేరగాళ్లు బాధితుడిని మహీంద్రా డెవలపర్స్ వెబ్‌సైట్‌లో చేర్చారు. పెట్టుబడి పెట్టి టాస్క్‌లు చేస్తే డబ్బులు వస్తాయని నమ్మించారు. ముందుగా రూ.10వేలు డిపాజిట్ చేసి, టాస్కులు పూర్తి చేసినందుకు రూ.16500 ఇచ్చారు. నమ్మకం కుదరడంతో సైబర్ నేరగాళ్లు సూచించిన విధంగా రూ.6.72లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తర్వాత లాభాలు రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.